# 8

## మూల వాక్యము: 1 కొరింథీయులకు 11:23-25

# నేటి ఆచరణ

ప్రభువు రాత్రి భోజనపు ఆచరణ బైబిల్ బోధపై ఆధారపడినదై యుండాలి. ప్రభువు రాత్రి భోజనమును ఆచరించునప్పుడు దానిలో ఏమి ఉండాలో దేవుడు తెలియజేశాడు, కాని ఎలా ఆచరించాలో స్పష్టీకరించ లేదు, ఏమి చేయాలో దానిని గురించి సూచనలు చేశాడు కాని ఏ ఆజ్ఞ లేదా ఉదాహరణ కాని ఇవ్వనందున, ప్రభువు రాత్రి భోజనము చేసే రీతిని మానవుని వివేకమునకు మరియు ఎంపికకు వదలివేశాడు.

### మూలవస్తువులు పొందుట

రొట్టె మరియు ద్రాక్షారసమును కొనవచ్చును లేదా ఇంటివద్ద చేయవచ్చును ఈ విషయం సంఘ నాయకులు నిశ్చయించుకునే స్వతంత్రత కల్గియున్నారు. పై రెండింటిలో రొట్టె పులియ కూడదు, పాత్రలోనిది ప్రభువు రాత్రి భోజనమును స్థాపించినప్పుడు యేసు ఉపయోగించిన ద్రాక్షారసములా ఉండాలి.

### భోజనము సేవించే ముందు

భోజనము సేవించేముందు ఏమి చేయాలో లేఖనాలు తెలుపలేదు. యేసు సంక్షిప్తముగా ఆ రొట్టె ఆయన శరీరమని, వారికొరకు ఇవ్వబడినదని అపొస్తలులకు దాని అర్థమును వివరించాడు (లూకా 22:19; 1 కొరింథీయులకు 11:24). రొట్టెను భుజించిన తరువాత గిన్నె పాప క్షమాపణ కొరకు చిందించబడిన ఆయన రక్తము వలనైన క్రొత్త నిబంధన అని చెప్పాడు (మత్తయి 26:28; మార్కు 14:24; లూకా 22:20; 1 కొరింథీయులకు 11:25; చూడు ప్రకటన 1:5).

ప్రభువు రాత్రి భోజనము ముందు ఒక పాట పాడాలని ఏమి రికార్డు చేయబడలేదు. ఆరాధనకు పాడుట అనుమతించబడినందున (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16 చూడు), ఎన్నుకొనబడిన మంచిపాట (లేదా పాటలు) పాల్గొనేవారిని, యేసు జీవితము, ప్రేమ, త్యాగము, పునరుత్థానము మరియు ఆయన రాక మీద ధ్యానముంచడానికి తగినవైయుండాలి.

ఆరాధకులు యేసుమీద ధ్యానముంచుటకు మరియు ఆత్మీయ బలము కొరకు ఆయన దగ్గరకు చేర్చే ఎలాంటి ఉపన్యాసమైన చేయవచ్చును. ప్రభువు రాత్రి భోజనమునకు సంఘమును సిద్ధముచేసే వారు వీటిని చేయవలెను:

- జాగ్రత్తగా ఒక లేఖనము లేదా లేఖనాలను యేసుకు అన్వయించి, మరియు ఆత్మీయ అర్థములను చర్చించాలి.
- సంఘము యేసుమీద ధ్యానముంచుటకు ఉద్దేశించబడాలని అతడు తెలుసుకోవాలి.

- తనవైపు ఆకర్షించుకొనకుండునట్లు జాగ్రాత్త పడవలెను. ప్రభువు రాత్రి భోజనమునకు కేంద్రం క్రీస్తు గనుక అతడు సిలువ వేయబడిన క్రీస్తును మహిమపరచాలి (1 కొరింథీయులకు 2:2).

## రొట్టె మరియు గిన్నె అందించుట

రెండవ శాతాబ్దపు ప్రారంభములో ప్రభువు బల్ల పనిని పెద్దలు నిర్వహించేవారు. సుమారు క్రీ.శ. 110 సంలో, ఇగ్నేషియస్ ఈలాగు చెప్పాడు,

> సంఘమునకు సంబంధించిన వాటిని బిషప్పు తప్ప మరెవరు చేయకూడదు. బిషప్పు క్రింద ఉన్నవారు లేక బిషప్పుచే అప్పగింపబడిన వారు దానిని నిర్వహించాలి.[1]

సుమారు క్రీ.శ. 200 సంలో, ప్రారంభ సంఘమునకు సంబంధించి గొప్ప సంపుటిని మరియు వివిధ రచనలను చేసిన రోమన్ హిప్పోలైటస్, మాదిరి ప్రార్థనను వ్రాసి యిలా తెలిపినాడు,

> బిషప్పు మాదిరి ప్రార్థనను అనుసరించి ప్రార్థిస్తాడు. సంక్షిప్త రూపములోనే ప్రార్థించవలసిన అవసరం లేదు, ఎవరూ అతనిని ఆటంకపరచ లేరు.[2]

పెద్దలు ప్రభువు రాత్రి భోజనమును నడిపించుటలో తప్పు లేదు, కాని అలాంటి పద్ధతి లేదా ఆచారము నిర్బంధము కాదు. సంఘములో ఎవరు ప్రభువు బల్లవద్ద పరిచర్య చేయాలో క్రొత్త నిబంధన తెలుపుట గాని, ఉదాహరణ నివ్వడం గాని లేనందున, విశ్వాసముగల ఏ క్రైస్తవుడైన నడిపించుట అంగీకరింపబడుతుంది. స్త్రీలు సంఘములో మాట్లాడుటకు లేదా ఆరాధనలో నడిపించుటకు సెలవు లేనందున వారు మినహాయించబడ్డారు (1 కొరింథీయులకు 14:34, 35) లేక ప్రారంభ సంఘ చరిత్ర దృఢపరిచే సత్యమేమంటే (1 తిమోతి 2:11, 12), బహిరంగ సమావేశములలో స్త్రీలు కాదు, పురుషులే నడిపించారనేది.

రొట్టె మరియు గిన్నె ఎలా అందిచాలనే విషయం క్రొత్త నిబంధన తెలియపరచలేదు. ఈ క్రింది ఉదాహరణలతో పాటు సంఘాలు వివిధ రకములుగా చేస్తాయి:

- ప్రభువు రాత్రి భోజనము తీసుకొనుటకు బల్ల ముందు వరుసగా చేరవచ్చు.
- ప్రభువు చిహ్నాలను పంచేవారు వాటిని సంఘములో ముందునుండి వెనుకకు పంచవచ్చు (లేదా వెనుకనుండి ముందుకు).
- పంచేవారు రొట్టెను ముందునుండి వెనుకకు పంచవచ్చును తరువాత ప్రార్థన చేసి గిన్నెను వెనుకనుండి ముందు వరుకు సంఘ సభ్యులకు పంచవచ్చును.
- కొన్ని సంఘాలు రొట్టె అందించిన తర్వాత ఆగి అందురు ఒకేసారి తింటారు తర్వాత పాత్రను పంచిన తర్వాత ఆగి ఒకేసారి త్రాగుతారు.

## పరిచర్య క్రమము

యేసు రొట్టెను విరచి అపొస్తలులకు ఇచ్చెను, తరువాత వారు పాత్రలోనిది త్రాగిరి. యేసు ఈ ఉదాహరణలో ప్రత్యేకమైన క్రమం ఉంది, ఇది నేడు అనుసరించవలసిన పద్ధతి. (మత్తయి 26:26, 27; మార్కు 14:22, 23; లూకా 22:17-20; 1 కొరింథీయులకు

11:23-25 చదువుము.)

రొట్టెను ఆయన ఈ విధముగా చేశాడు:

- దానిని తీసుకున్నాడు.
- దానిని ఆశీర్వదించెను, లేదా దానికొరకు కృతజ్ఞతలు చెల్లించెను.
- దానిని విరిచెను.
- అపొస్తలులకు దానిని అందిచెను.
- ఆయనను జ్ఞాపకము చేసుకొనుటకు తినమని వారికి చెప్పెను.

తర్వాత పాత్రను తీసుకొని ఇలాగు చేశాడు:

- పాత్రను తీసుకొని అపొస్తలులకు ముందుగానే ఇచ్చి, దాని కొరకు కృతజ్ఞతలు తెలియజేసెను.
- ఆయనను జ్ఞాపకము చేసుకొనుటకు త్రాగుమని వారికి చెప్పెను.

యేసు రొట్టెను అందించుటకు ముందు దానిని తీసుకొని విరిచెను అనే ప్రతిపాదన ప్రభువు రాత్రి భోజనమును "రొట్టె విరుచుట" (అపొస్తలుల కార్యములు 2:42) లేక "రొట్టె విరిచి" (అపొస్తలుల కార్యములు 20:7; చూడు 1 కొరింథీయులకు 10:16) అని పిలుచుటకు కారణమాయెను. భోజనము చేయుటను సాధారణముగా సూచించుటకు ఉపయోగించే భాషా ప్రయోగం యిది అయ్యుండవచ్చు – దీని విషయములో ప్రభువు భోజనము.

## రాత్రి భోజనము కొరకు ప్రార్థనలు

ప్రభువు రాత్రి భోజన సమయంలో యేసు ప్రార్థనలకు సంబంధించి రెండు గ్రీకు పదములు ఉపయోగించబడెను: *eulogeo*, "ఆశీర్వదించు" (దానినుండి "eulogy" స్తుతి పుట్టినది), మరియు *eucharisteo*, "కృతజ్ఞతలు" (దాని నుండి "Eucharist" వచ్చెను).

మత్తయి మరియు మార్కు ప్రకారము యేసు రొట్టెను "ఆశీర్వదించెను" (*eulogeo*): "యేసు రొట్టెను పట్టుకొని, దాని ఆశీర్వదించి, విరిచి" (మత్తయి 26:26); "ఆయన యొక రొట్టెను పట్టుకొని, ఆశీర్వదించి, విరిచి" వారికిచ్చెను (మార్కు 14:22).

యేసు రొట్టె కొరకు "కృతజ్ఞతలు" (*eucharisteo*) తెలిపెనని లూకా మరియు పౌలు వ్రాశారు: "పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దానిని విరిచి" (లూకా 22:19); "ప్రభువైన యేసు … రొట్టెను ఎత్తుకొని; కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, దానిని విరిచి …" (1 కొరింథీయులకు 11:23బి, 24ఎ).

పాత్ర కొరకు ప్రార్థించునప్పుడు, యేసు "కృతజ్ఞతాస్తుతులు" చెల్లించెను (*eucharisteo*) (మత్తయి 26:27; మార్కు 14:23). యేసు పాత్రను అందించేముందు ఆశీర్వదించినట్టు లేదా కృతజ్ఞతలు తెలిపినట్టు పౌలు తెలుపలేదు (1 కొరింథీయులకు 11:25).

"ఆశీర్వదించు" మరియు "కృతజ్ఞతాస్తుతులు" చెల్లించు అనునవి పరస్పరము మార్చి ఉపయోగించారు. కారణమేమనగా, "ఆశీర్వదించు" (*eulogeo*) అనగా "కృతజ్ఞతలు" చెల్లించు లేదా "ప్రత్యేకముగా ఇవ్వబడినందుకు ప్రశంసము వ్యక్తపరచు" అని అర్థము

4000 మందికి ఆహారము పంచినప్పుడు రొట్టెలు విరుచుటకు ముందుగా ప్రార్థించిన విషయములో ముందుగా యేసు "కృతజ్ఞతాస్తుతులు" చెల్లించెను (*eucharisteo*) అని మత్తయి ఉపయోగించాడు (మత్తయి 15:36–38), కాని మార్కు "ఆశీర్వదించెను" (*eulogeo*) అని ఉపయోగించాడు (మార్కు 8:7–9).

రొట్టె మరియు పాత్రలో పాలుపొందుటకు ముందుగా ప్రార్థనలు చేయుట, యేసును సిలువపై బలిగా అర్పించినందుకు దేవునికి కృతజ్ఞతను తెలుపుట అని తెలుపుతాయి. అవి వ్యక్తిగతమైన ప్రార్థనలై యుండకూడదు, కాని మిగిలిన సంఘమంతా మౌనముగా ప్రార్థించినట్లుగా అర్థము అయి ఉండాలి. అలాంటి ప్రార్థనను చేయుట దీర్ఘపు ప్రార్థన లక్ష్యముగా ఉండకూడదు, కాని అర్థవంతముగా ఉండాలి. సరళత, నిష్కపటము అన్ని బహిరంగ ప్రార్థనల లక్షణమైయుండాలి.

ఇవ్వబోయేముందు కొంతమంది సంఘమునకు రొట్టె మరియు రసపాత్ర రెండింటికి ఒకే సారి ప్రార్థిస్తారు. యేసు రొట్టెకు ముందుగా ఒక ప్రార్థన మరియు పాత్రకొరకు ముందుగా మరొక ప్రార్థనను చేయుటలో యేసు మంచి కారణమును కల్గి ఉండియున్నాడు. ఆయన ఉదాహరణను అనుసరించుట బహు ఖచ్చితమైన విషయము రొట్టె మరియు రస పాత్రలు అందించుటకు ముందు ప్రతి దానికొరకు ప్రార్థించాలి.

## ఎవరికి?

రొట్టె మరియు పాత్రను చిన్న పిల్లలకు, క్రైస్తవులు కాని వారికి, మరియు సందర్శకులకు అందించవచ్చునా? కొన్ని మత శాఖలు సందర్శకులు ప్రభువు బల్లలో అనుమతించుటకు వారికి సిఫారసు పత్రిక అవసరమై యుంటుంది. ఏమైనప్పటికి ఇది అవసరములేదు, కొందరు సంఘములోని సభ్యుల జాబితాలో ఉన్నవారికి మాత్రమే ప్రభువు బల్లను అందిస్తారు. మరల, ఇలాంటి ఆచరణ క్రొత్త నిబంధనలో కన్పించదు.

విషయము తెలియని సందర్శకులు ఉన్నప్పుడు, ప్రభువు బల్లలో ఎవరు పాల్గొనాలో ఒకరు దాని ప్రాముఖ్యతను వివరించాలి. క్రీస్తు శరీరములో, సంఘములో (కొలొస్సయులకు 1:18) ఉన్నవారు ప్రభువు బల్లలో భుజించు హక్కు కల్గి ఉంటారు (1 కొరింథీయులకు 10:16, 17; 12:13). ఆ శరీరములో ఉన్నవారు (రోమీయులకు 12:5), క్రీస్తులోని బాప్తిస్మము పొందిన క్రైస్తవులు (రోమీయులకు 6:3; గలతీయులకు 3:27).

బాప్తిస్మము పొందని పిల్లలను పాల్గొననీయకూడదు. హాజరైన క్రైస్తవులు తమ్మును తాము పరీక్షించుకొని యోగ్యముగా పాల్గొనాలి (1 కొరింథీయులకు 11:27, 28). రొట్టె మరియు రసపాత్రను సంఘము సహవాసము చేయకూడదని మినహాయించిన వ్యక్తికి తప్ప, ప్రతి క్రైస్తవునికి అందించాలి (1 కొరింథీయులకు 5:11).

## ప్రభువు రాత్రి భోజనము సమయము

లేఖనము ప్రభువు రాత్రి భోజనము ఏ దినమున భుజించాలో తెలిపినది కాని, ఏ సమయమో తెలుపలేదు. త్రోయలోని సంఘము ఆదివారమున, వారములో మొదటి దినమున కూడెను (అపొస్తలుల కార్యములు 20:6, 7). ఏ సమయమో దానికి గొప్ప ప్రాధాన్యత లేనందున సంఘమునకు మిక్కిలి అనుకూలమైన సమయానికి వారంలో మొదటి

దినమున కూడకొనవచ్చును. ప్రారంభ శతాబ్దపు క్రైస్తవ్యములో, కొందరు క్రైస్తవులు వారు పనికి వెళ్ళేముందు ఉదయమున కూడిరి.

సమావేశపు ప్రారంభములో గాని, మధ్యలో గాని, ముగింపుకు ముందుగాని ప్రభువు బల్ల ఆచరించవచ్చును. సమావేశములో ప్రభువు బల్ల చుట్టు ఉండే విధముగా ప్రణాళిక అప్పుడప్పుడు చేసుకుంటే అది ఉపకారముగా ఉండవచ్చును. దేవుడు బలి అర్పించు గొఱ్ఱె పిల్ల వలె యేసు గౌరవించబడుటకు పాటలు, లేఖనములు మరియు ప్రసంగము ఆయన మీద దృష్టించునట్లు మనము ఆయన బల్ల చుట్టు చేరుతాము.

సంఘములో కొద్దిమంది ఉదయపు సమావేశమునకు హాజరు కాలేకపోతే, ప్రభువు రాత్రి భోజనమును ఆ రోజులో తర్వాత వారికి అందించుటకు ఏర్పాటు చేస్తుంది.

న్యాయబద్ధమైన హేతువులచే క్రైస్తవులు కొందరు, అనారోగ్యమువలన గాని, గాయపడి గాని, ఇబ్బంది వలన గాని లేదా ఆసుపత్రిలో ఉండి గాని హాజరు కాలేక పోవచ్చును. నిశ్చయముగా, అలాంటివారికి ప్రభువుతో అన్యోన్యత కల్గియుండుటకు మరియు ఆత్మీయ బలము పొందుటకు వారికి అవకాశం కలిగించుట ప్రయోజనకరం. కొంతమంది ఆ రొట్టె, రసపాత్రను తీసుకెళ్ళి పాటలతో, ప్రార్థనతో, లేఖనములతో మరియు సంక్షిప్తముగా బోధన చేయుటతో వారిని బలపరచుట మంచిది. ఇవన్నియు దేవుని ప్రజల ఆత్మీయ జీవితమునకు ముఖ్యమైనవి.

ప్రభువు రాత్రి భోజనములో పాలు పొందుటకు మాత్రమే రావడానికి నిశ్చయించుకొని వెళ్ళిపోయేవారు, ఇతర క్రైస్తవ సహవాసము మరియు ఆరాధన విషయాల్లో ప్రాముఖ్యతను ఉపేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో పై విషయము క్షమించబడవచ్చును.

## సారాంశము

ప్రభువు దినాన క్రైస్తవ సహవాసంలో ప్రభువు రాత్రి భోజనము ఒక పూర్ణమైన మరియు ప్రాముఖ్యమైన భాగమైయున్నది. అందించేవారు, పాల్గొనేవారు రొట్టెను తినుట పాత్రలోనిది త్రాగుట యేసుయొక్క శరీరము మరియు రక్తమును తెలియజేస్తున్నాయనే ప్రాముఖ్యతను అర్థము చేసుకోవాలి. ప్రభువు రాత్రి భోజనమును ఆచరించువారు రొట్టెను తిని పాత్రలోనిది త్రాగునప్పుడు యేసును ఎలా జ్ఞాపకము చేసుకుంటున్నారో ఆయన గమనిస్తున్నాడని ఆలోచించినప్పుడు బాగుగా ప్రవర్తించుటకు వీలవుతుంది.

---

సూచన

[1]Ignatius *Smyrnaeans* 8:4, 5. [2]Hippolytus *Apostolic Traditions* 4.10.

---

## పారంపర్యములు మరియు ప్రభువు రాత్రి భోజనము

అప్పుడు పరిసయ్యులును శాస్త్రులును – "నీ శిష్యులెందుకు పెద్దల పారంపర్యాచారము చొప్పున నడుచుకొనక, అపవిత్రమైన చేతులతో భోజనము చేయుదురని ఆయన నడిగిరి," అందుకాయన వారితో ఈలాగు చెప్పెను:

ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని,
వారి హృదయము నాకు దూరముగా ఉన్నది.
వారు, మానవులు కల్పించిన పద్ధతులు దేవోపదేశములని

> బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుచుదురు అని వ్రాయబడినట్టు. వేషధారులైన మిమ్మునుగూర్చి యెషయా ప్రవచించినది సరియే. మీరు దేవుని ఆజ్ఞను విడిచిపెట్టి, మనుష్యుల పారంపర్యాచారమును గైకొనుచున్నారు. మరియు ఆయన – మీరు మీ పారంపర్యాచారమును గైకొనుటకు దేవుని ఆజ్ఞను బొత్తిగా నిరాకరించుచుదురు (మార్కు 7:5–9).

ముగిసిన శతాబ్దాలలో ప్రభువు రాత్రి భోజనము పారంపర్యములచే చుట్టబడి ఉండెను, వివిధ పారంపర్యములు కలవు. వాటిలో కొన్ని తప్పిదమైనవి, కొన్ని ఆచరించుటకు తగినవి. పారంపర్యము (*paradosis*) అనగా అప్పగించబడినది అని అర్థము. మూడు రకములైన పారంపర్యములు గలవు.

(1) *దేవుని పారంపర్యములు* దైవావేశ పూరితమైన మనుష్యులవలన అప్పగించబడినవి. ఈ బోధలు జాగ్రత్తగా అనుసరించవలసి యుంటుంది, అవి దేవుని నుండి అందించబడినవి.

> మీరు అన్ని విషయములలో నన్ను జ్ఞాపకము చేసికొనుచు నేను మీకు అప్పగించిన కట్టడలను (పారంపర్యములను) గైకొనుచున్నారని మిమ్మును మెచ్చుకొనుచున్నాను (1 కొరింథీయులకు 11:2).

> కాబట్టి నా సహోదరులారా, నిలుకడగా ఉండి, మా నోటిమాటవలననైనను మా పత్రిక వలననైనను మీకు బోధింపబడిన విధులను (పారంపర్యములను) చేపట్టుడి (2 థెస్సలొనీకయులకు 2:15; 3:6 చూడు).

(2) మానవ *పారంపర్యములు దేవుని కోరికతో లేదా ఇష్టముతో విరోధము కల్గిస్తాయి అవి దేవుని ఆజ్ఞలను ప్రక్కనబెడతాయి* (మార్కు 7:13). ప్రభువు రాత్రి భోజనములో ద్రాక్షారసమునకు బదులుగా నీరు ఉపయోగించుట (మత్తయి 26:28, 29) మరియు బాప్తిస్మములో ముంచుటకు బదులుగా నీటిని చిలకరించుట (రోమీయులకు 6:4; కొలొస్సయులకు 2:12) అనునది కొన్ని ఉదాహరణలు. మానవ అన్వేషణల ఆచారములైయున్నావి. ఈ రకమైన పారంపర్యములు దేవుని సత్యమును అనుసరించుటకు ప్రజలను ఆటంకపరుచుతాయి (తీతుకు 1:14). ఆలాంటివి దేవునికి ఆంగీకారము కానివి (మత్తయి 15:2–6; మార్కు 7:3, 7–13; గలతీయులకు 1:14; కొలొస్సయులకు 2:8).

(3) *మానవ పారంపర్యములు దేవుని ఆజ్ఞలను ప్రక్కన* పెట్టవు *కుటుంబ పారంపర్యములను,* జాతియ పారపంపర్యములను, మతసంబంధము లేని సెలవు అచరణలు, లేదా క్రొత్త నిబంధన బోధలను పారంపర్యముల విధానములో కొనసాగించుటను కలుపుతాయి. సంఘము కూడా సమయము, ఆరాధన కార్యక్రమములను క్రమపద్ధతిలో పెట్టుట, మరియు మనము ఇంటి వద్ద తినే ఆహారపదార్థములు వీటికి ఉదాహరణలు (రోమీయులకు 14:2, 3; కొలొస్సయులకు 2:16; 1 తిమోతి 4:1–4). అలాంటి ఆచారాలను మనం ఆచరిస్తున్నాము. క్రొత్త నిబంధనలో బోధకు కలపడం లేదా తీసివేయడం లేదా మార్చడం చేయకూడదు; కాని ఇతరములైన వాటికి మనము బంధించబడకూడదు.